

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 28 । జూన్ । 2023 । పేజీలు : 5


## పోలీస్ శాఖ పనితీరును ప్రశంసించిన డిజిపి



**సూర్యాపేట జూన్ 27 మనం ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ పనితీరును డిజిపి అంజనీ కూమార్ గుర్తించి ప్రశంసించారు. దీనిలో భాగంగా మంళవారం హైదారాబాద్ డిజిపి కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌కు ప్రశంస పత్రాన్ని డిజిపి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...... జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తుందని, దీనిలో భాగంగానే సిబ్బంది అంతా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తు పలు విభాగాలలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసినందుకు అభినందనలుతెలిపారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

- **రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్**
- **ప్రజలకు పాదర్శకంగా సేవలందించాలి**
- **పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన**
- **పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం**

**నల్గొండ, జూన్ 27 (మనం ప్రతినిధి) :** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి అంజనికుమార్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ రోజు డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను జిల్లా ఎస్పి కె. అపూర్వ రావు ఐఖి గారిని డిజిపి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి



ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,

2లో...

## పీడీఎస్ దందా న్యూస్ రాకుండా రాజీ కుదిర్చే యత్నం..!

### ఓ దళారీ కి టాస్క్ అప్పగించిన వ్యాపారులు..?

**మిర్యాలగూడ జూన్ 27 (మనం న్యూస్) :** ప్రభుత్వం సబ్సిడీ భారం భరించి పేదలకు అందజేస్తున్న రేషన్ బియ్యం దందాను అరికట్టాల్సిన సివిల్ సప్లై అధికార యంత్రాంగం చేతులెత్తే స్తోంది. ప్యాడీ వ్యాపారంతో కోట్లకు పడగలెత్తిన మిల్లర్లకు సబ్బిడీ బియ్యం మాఫియాకు అధికారులు అన్ని విధాల సహకరిస్తూ, ప్రభుత్వ వ్యవస్థపై పూర్తిగా విశ్వసనీయత కోల్పోయే దశకు దిగజార్చారు. తాజాగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద గల ఓ రైస్ మిల్లులో భారీగా పీడీ ఎస్ స్టాక్ గుర్తించిన సివిల్ సప్లై అధికారులు వాటి గుట్టును తేల్చకుండా రాజీ పడాలని ఇప్పటికే సూచించిన తీరుతో దందా ఏ రేంజ్ లో జరుగుతుందో అర్దం చేసుకోవచ్చు.ప్రతినెల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం నుంచి ముగింపు వరకు డీలర్ల నుంచి వారు ఏర్పాటు చేసుకున్న దళారులు వద్ద అక్రమంగా కొనుగోలు చేస్తూ గుట్టుగా డంప్ చేసి మిల్లుకు తరలించడం



ఆనవాయితీగా దందా సాగుతోంది.అయితే ఈ విషయమై సివిల్ సప్లై ఆఫీసర్లకు సమాచారం అందగా తనిఖీలు చేసి వదిలేసింద్రు.అయితే ఇదంతా ఓ వ్యవహార మైతే హుజూర్ నగర్, మిర్యాలగూడ,ఇతర ఏరియాల నుంచి నిత్యం ఇక్కడి గూడూరు మిల్లుకు పీడీఎస్ బియ్యం వస్తోందన్నది బహిరంగ రహస్యం.సీఎంఆర్ కోటా భర్తీ, ఇతర అవసరాలకు మిల్లు కేంద్రంగా గుట్టుగా సాగుతున్న పీడీఎస్ దందా పై న్యూస్ రాకుండా సదరు మిల్లుకు సంబంధించిన వ్యక్తులతో పాటు పలువురు అన్నిట్లో ఆరితేరిన ఓ దళారీని ముందు పెట్టీ రాజీ కుదుర్చుకునే యత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ పీడీఎస్ వ్యవహారంలో సదరు దళారీ కనుసన్నల్లోనే అన్ని వర్గాలకు ఆర్ధిక పంపకాలు జరుగుతున్నాయ లేక మరేంటో తెలియదు కానీ పీడీఎస్ దందాను సామాజిక బాధ్యతగా అడ్డుకోవాల్సిన తరుణంలో రాజీ కుదిర్చే యత్నం చేయటమే పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైన సివిల్ సప్లై ఆఫీసర్లు ప్రభుత్వ సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**భువనగిరి, జూన్ 27 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ గ్రూప్-ఐగ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కనెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వచ్చే జూలై 1న నిర్వహించబడే గ్రూప్-ఐగ పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ అధికారులతో నిర్వహించబడిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు



70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని కోసం18 రూట్లను రూపొందించడం జరిగిందని, పరీక్షా నిర్వహణకు 70 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,

3లో...

## రైతుల కోసమే అగ్రి లీగల్ ఎయిడ్ క్లీనిక్‌లు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి**

**మునుగోడు జూన్ 27 మనం న్యూస్ :** రైతు సమస్యల పరిష్కారానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లినికులు ప్రారంభించినట్లు జిల్లా జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుమందుల బారిన పడకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పారాలిగల్ వాలంటీర్లు రైతు సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటారని వారి




సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి తహసిల్దార్ నెలపట్ల నరేష్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, పి ఎల్ వీ లు పగడాల నాగయ్య, కోడి రాములు, జంగమ్మ, యాదమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే : బూర నర్సయ్య గౌడ్

**చిట్యాల, జూన్ 27(మనం న్యూస్):** భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్. తన నియామకం పట్ల సహకరించిన మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని హైదరాబాదులో ప్రత్యేకంగా కలిసి శాలువాతో సన్మానించి తన కృతజ్ఞత భావాన్ని తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూర్ రవీందర్. మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల కాలంలో అందించిన పథకాల గురించి విస్తృత ప్రచారం చేస్తూ గ్రామ గ్రామానికి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే అని ముక్తకంఠంతో తెలియజేస్తూ నకిరేకల్ నియోజకవర్గం లో అందరిని కలుపుకొని ముందుకు పోవాలని ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బూత్ కమిటీ అధ్యక్షులు రావుల వెంకన్న, యువజన నాయకులు మర్రి హరీష్ రెడ్డి, పాకాల దినేష్, అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# తాంగ సమస్యలను పరిష్కరించాలి!

**కోదాడ,జూన్ 27మనం న్యూస్:**
కోదాడ లో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై కోదాడ మండల తాహసీల్దార్ ఆఫీసులో డిప్యూటీ తాహసీల్దార్ చల్ల శ్రీనివాసరావు కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు,ఎరువులు,రుణాలు అందుబాటులో ఉంచాలని,నకిలీ విత్తనాలు,ఎరువులను అరికట్టాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి లక్షలోపు రుణాలను వాటికి అయినటువంటి వడ్డీని కూడా ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని,తిరిగి రైతాంగానికి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.సన్నా చిన్నకారు రైతాంగానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించాలని,సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం పంటల ధరలపై కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రకారం మద్దతు ధరలను ప్రకటించాలని తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు పారేల్లి నాగయ్య, డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు,జిల్లా నాయకులు వల్లబుదాసు రాజు,వి.నరసింహారావు,ఉదయగిరి,ధారావత్ సైదా,తమ్మిశెట్టి వెంకన్న, మద్దెల జానయ్య,కోడి సైదులు,అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు




# రేరా చైర్మన్ సత్యనారాయణ ను కలిసిన మేవా జాతీయ కౌన్సిల్ సభ్యులు చాంద్ పాషా

**నల్గొండ, జూన్ 27( మనం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ గా పురపాలక శాఖ డైరెక్టర్ (సిడియంఎ) డాక్టర్ ఎన్ నారాయణ ఐఏఎస్ నియమితులైనందున వారికి మేవా జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ చాంద్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేరా చైర్మెన్ అనుభవం కలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించడం శుభసూచికమని తెలిపారు.




# ప్రైవేట్ దోపిడికి మిర్యాలగూడ కేరాఫ్గా మారింది

**....విద్యాశాఖ అధికారుల కనీస చర్యల్లేవు ...టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు**

**మిర్యాలగూడ జూన్ 27 (మనం న్యూస్) :** ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ల పేరిట మొదలయ్యే ఫీజుల దోపిడి అటు నుంచి స్కూల్ యూనిఫామ్స్,పుస్తకాల విక్రయం వరకు ప్రతి విద్యా సంవత్సరం కోట్ల రూపాయాల దోపడికి మిర్యాలగూడ కేరాఫ్గా మారిందని బహిరంగ విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్న విద్యాశాఖ ఆఫీసర్లు కనీస చర్యలు చేపట్టడం లేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు మండిపడ్డారు.ఇదే విషయమై టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కొంత మంది ప్రైవేట్ స్కూళ్ల ఓనర్లు అధికార పార్టీలో నేతలుగా కొనసాగుతుండటం మరోవైపు విద్యాశాఖ ఆఫీసర్లు సైతం మొక్కుబడి విధులు చేపట్టడంతో ఫీజుల దోపిడికి అడ్డుకట్ట పడటం లేదేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రైవేట్ స్కూళ్లలో విద్యాహక్కు చట్టం అమలు పర్చాలని డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు రావిరాల నాగేందర్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా లీడర్లు రమేష్ నాయక్,నవీన్ రఘు చావల వెంకటేశ్వర్లు,రాజు, రాజేష్,రమేష్,రాజేష్ ఉన్నారు.




## నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి,అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు నల్లగొండ డిఎస్పి, నరసింహ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ నాగేశ్వర రావు, డిసిఆర్బి, డిఎస్పీ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న సాగర్ జలాలు

**నాగార్జునసాగర్ జూన్ 27 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం మంగళవారం సాయంత్రానికి 518 అడుగులకు చేరుకుంది. మొత్తం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 405 టీఎంసీలు కాగా ప్రస్తుతం 149 టీఎంసీలు నీరు మాత్రమే ఉందని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ మల్లికార్జున రావు అన్నారు.గత సంవత్సరం ఇదే రోజు 533 అడుగులకు నీటిమట్టం ఉండగా ప్రస్తుత నీటిమట్టం 518 అడుగులకు చేరడంతో గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం 33 టిఎంసిల నీటిని తక్కువ కలిగి ఉన్నామని రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితిని బట్టి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలా వద్దా అనే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఆగస్టు రెండవ వారంలో సాగు నీరు అందివ్వడం జరుగుతుందని ఇంకా 45 రోజుల సమయం ఉంది కాబట్టి ఈ లోపు వర్షాలు పడి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతుంది కాబట్టి రైతాంగానికి సాగు నీరు అందివ్వాలనే ఉద్దేశంతో ఉన్నామని ప్రస్తుత నీటి నిల్వ ప్రకారము సాగు నీరు అందివ్వటం కుదరదని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీరు అందివ్వటం జరుగుతుందని అని తెలిపారు.

## మెస్ చార్జీల పెంపు ఏది

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**




**మిర్యాలగూడ, జూన్ 27 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 25 శాతం పెంచుతామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదని నిరుపేద స్టూడెంట్ల పట్ల ఈ రకంగా వ్యవహరిస్తరా అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక బీసీ బాలికల వసతి గృహం సందర్శించి విద్యార్థులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మెస్ చార్జీల పెంపుపై మంత్రి వర్గ ఉప సంఘం ఆమోదం తెలిపి ఐదు నెలలు గడుస్తోందన్నారు.క్వాలిటీ ఫుడ్,ఇతర సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందే తప్ప క్షేత్రస్థాయిలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. తక్షణం మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.బడుగు,బలహీన వర్గాల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు బంటు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ యాదవ్, భూమిక,వినీత, లావణ్య,శివాని,కావేరి, దివ్య,మాధవి,కల్యాణీ, సుమ,నాగమణి,యమున తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర పర్యటనలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చింతపల్లి జూన్ 27(మనం న్యూస్):** మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ శ్రీ విట్టల్ రుక్మిణీ సత్యభామసహిత దేవాలయంలో మగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ 600 వాహనశ్రేణితో హైదరాబాద్(ప్రగతిభవన్) నుంచి సోమవారం బయలుదేరి మహారాష్ట్ర సభలో పాల్గొనేందుకు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వెళ్లారు. ఈ మేరకు దేవరకొండ, నల్గొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల



భూపాల్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిశారు.

## మహిళలకు రాష్ట్రంలో రక్షణలేకుండా పోయింది

**సూర్యాపేట టౌన్ జూన్ 27 మనం న్యూస్ః**




ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు చట్టాలు చేసి వదిలివేస్తున్నారని పూర్తి స్థాయి చర్యలను చేయడంలో విఫలం అవుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునితారావ్ విమర్శించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగ డ అనురాధరావు అధ్యక్షతన ఏర్పాటు చేసి పార్టీ సమీక్షా సమావేశంలో ఆమె పాల్గోని మాట్లాడారు. బిఆర్ఎస్, బిజేపి రెండు ఒకటేనని, వాటి అజెండా కూడా ఒకటేనని పేర్కోన్నారు. రాష్ట్రంలో విద్యకు లేని విలువ మద్యానికి ఉందని, ఎక్కడ చూసిన మద్యం దొరుకుతుందని, ఆరికట్టాల్సిన ప్రభుత్వం మిన్నకూరుకుంటుందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, రైతులకు రుణామాఫి, నిరుద్యోగ భృతి వంటివి ఎన్నికల సమయంలో సిఎం కేసిఆర్ చెప్పి విస్మరించారని, దేశంలో ప్రధాని మోడీ ప్రభుత్వ ఆస్తులను తన మిత్రులనై ఆధాని, అంబానీలకు పంచిపెడుతున్నారని, పేద ప్రజలకు విద్యను పూర్తి స్థాయిలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయిన్నారు. ఇంటింటికి నీరు అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అంతకు ముంది రాష్ట్ర ప్రజలు నీళ్ల త్రాగనట్లు చెబుతుండటం విందూరంగా ఉందని, 60 కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి 9 ఏండ్ల బిఆర్ఎస్ ఎంచేసిందో అర్థం కావడంలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికంగా ఉన్న బిసిలకు అధిక సీట్లు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. అదేవిధంగా రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ పార్టీని తప్పకుండా గెలిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ స్టేట్ కోఆర్డీనేటర్ నీలా పద్మా, జిల్లా ఇంచార్జ్ దుర్గారాణి, నియోజకవర్గం, మండల, గ్రామ, బ్లాక్‌ల మహిళా అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గోన్నారు.

## అధిక ఫీజుల వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట టౌన్, జూన్27 మనం న్యూస్ః**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజుల వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని, పిడిఎస్‌యూ విజృంభన రాష్ట్ర సహాయ కార్యదర్శి బెల్లి నాగరాజు డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలోని ఎడీ శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ




సంఘం ఉపాధ్యక్షుడు జానీ, పవన్, మల్లేష్, అవిలయ్య, నవీన్ పాల్గోన్నారు.

## సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా



**తిరుమలగిరి జూన్ 27 మనం న్యూస్ః** గత వారం రోజుల నుండి తమ గ్రామానికి విద్యుత్ సరఫరాలేక నారుమడులు ఎండిపోతున్నాయని, మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన రైతులు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు మంగళవారం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ... గ్రామంలో లైన్ మెన్ ఉన్నప్పటికి విధులు సక్రమంగా నిర్వహించకుండా ప్రైవేటు గా మహేష్ అనే వ్యక్తిని అసిస్టేంట్‌గా పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఈ నెల 21వ తేదీన ఎల్‌సి తీసుకుని పని చేస్తున్న క్రమంలో ఎల్‌సి రిటన్ చెప్పకముందే సబ్ స్టేషన్ అపరేటర్ విద్యుత్ సరఫరా చేయడంతో ప్రమదానికి గురై ప్రాణాపాయం నుండి బయట పడినట్లు తెలిపారు. అప్పటి నుండి గ్రామానికి సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చేయండా అధికారులు గ్రామానికి రాకుండా ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి దీనిపై విచారణ జరిపి లైన్‌మెన్, అపరేటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా విద్యుత్ సక్రమంగా సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని షాక్‌గురిఅయిన బాధితుడు మహేష్‌కు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎడిఎ అరుణ్‌క్రాంతి రైతులకు వివరణ ఇస్తు గ్రామాలలో విద్యుత్ సిబ్బంది ప్రైవేటు వ్యక్తులతో పని చేయించకూడదని, ఏలాంటి ప్రమాదాలు జరిగిన సంబంధిత సిబ్బందిపైనే బాధ్యత ఉంటుందని, పేర్కో న్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ గోపాల్, రైతులు బంగారి, యాదగిరి, నాగరాజు, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

74 మంది లైజనింగ్ అధికారులు, 38 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, జిల్లాలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జులై 1 న జరిగే పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని, ఇన్విజిలేటర్లతో ముందుగా అవగాహన సమావేశం ఏర్పాటు చేసుకొని నిబంధనలను క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. పరీక్షా కేంద్రం లోనికి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కు అనుమతి లేదని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్ ఫోన్లు, వాచీలు, క్యాలిక్యులేటర్లు, బ్లూ టూత్, పెన్ డ్రైవ్ లు, హియరింగ్ ఎయిడ్స్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులు షూ ధరించి రావద్దని, చెప్పులు ధరించి రావాలని, అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్ ఫోన్లు అనుమతించవద్దని అన్నారు. పరీక్ష కేంద్రం లోనికి ఐ.డి.కార్డ్, హాల్ టికెట్ లేకుండా అభ్యర్థులను ఎవ్వరినీ అనుమతించవద్దని తెలిపారు. ముందుగా తహశీలుదారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి వసతులపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం భవనంలో క్రింద ఫ్లోర్ లో ఉన్న గదులు కేటాయించాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, గిరిధర్, మానస తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం తప్పని తిప్పలు..... పట్టించుకోని అధికారులు

**చింతపల్లి జూన్ 27 (మనం న్యూస్):**



చింతపల్లి మండలం రోటిగడ్డకు చెందిన నేనావత్ లక్ష్మయ్య (65) వికాలంగుడు నివాసం రోటిగడ్డ తండాలో ఉంటాడు. నెలసరి పింఛన్ కోసం పోలేపల్లిరాంనగర్ గ్రామానికి వచ్చి పింఛన్‌తీసుకోవడం జరుగుతుంది. తక్కళ్లపల్లి తపాల కార్యాలయంలో నెలసరి డబ్బులు కూడా ఇవ్వచ్చు. కానీ అతనికిఅధికారుల నిర్లక్ష్యం కారణంగా పోలేపల్లిరాంనగర్ తపాల కార్యాలయంలో డబ్బులు నెలసరి తీసుకోవడం తీవ్రఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో సంబంధిత శాఖాధికారుల దృష్టికీ తీసుకెళ్లిన ఫలితంలేకపోయిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. నెలసరి డబ్బుల కోసం లక్ష్మయ్య తమ రాకపోకలు కొనసాగించాలంటే ఆటోల్లో వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పింఛనదార్లను గుర్తించి స్థానికంగా తపాల కార్యాలయంలో డబ్బులు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సోమయ్య సేవలు చిరస్మరణీయం: కన్వీనర్ హరిబాబుశర్మ

**చింతపల్లి జూన్ 27 (మనం న్యూస్):**



చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(వరాల్) పట్టణానికి చెందిన పూరె సోమయ్య ఆధ్యాత్మికతను ప్రోత్సహించి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని శ్రీసాయిమందిర్ కన్వీనర్ వంచన హరిబాబుశర్మ అన్నారు. ప్రథమ సంవత్సరికం సందర్భంగా వెంకటేశ్వరనగర్(వరాల్) మంగళవారం వారి కుటుంబ సభ్యులు ఆయన చిత్రం వద్ద పూల మాలలు వేసి ఆయన చేసన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాజంలోని ప్రజలతో ఎల్లప్పుడే మమేకంగా ఉంటూ శ్రీసాయిమందిరంలో ఏ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్వచ్ఛందంగా సోమయ్య ముందుకొచ్చి తన వంతు సహకారం అందించేవారన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించుటకు ఆయన కృషిఎంతో ఆమోఘమని ఆయన సేవలను కొనొయాడారు. వేద బ్రాహ్మణులతో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

# ఇండ్ల స్థలాల కోసం 3న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**చండూర్ –జూన్ 27 (మనం న్యూస్ ) :** అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,జులై 3నకలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరులో సిపిఎం మండల కమిటీ సమావేశం సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి, ఇంతవరకు నెరవేర్చుకపోవడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, 5 లక్షల రూపాయలకు ఇవ్వాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకునే పేదలందరికీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, ఇండ్ల స్థలాల భూములను పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, గ్రామీణ క్రీడల స్థలాల పేరుతో భూమిని తీసుకోవడం సరైనది కాదని వారు అన్నారు.. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూములను ఇండ్ల స్థలాలకే కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేశారు కానీ. వాటిని లబ్ధిదారుల పంపకంలో గ్రామ సభలు నిర్వహించి,పేదలను గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ, నేటికీ మాఫీ చేయకపోవడం వల్ల నాలుగున్నర సంవత్సరాల వడ్డీ భారం అదనంగా వడ్డీ భారం రైతులకుపడుతుందని, ఆ వడ్డీ భారాన్ని, రైతు ఖాతాలో జమ చేసి, బ్యాంకర్లు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆయన అన్నారు. పంట రుణాలను నాబార్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణ పరిమితిని పెంచి, రైతులకు పంటల వారిగా రుణాలు ఇవ్వాలనిఆయన కోరారు. ఈ ఖరీఫ్ సీజన్లో కల్తీ విత్తనాలు వ్యాపారం కొనసాగుతున్న అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు.జిల్లా అధికారులువిత్తనాలపై నిఘా పెట్టి, విత్తనాల అమ్మే ఫర్టిలైజర్ షాప్ లపై తనిఖీలు నిర్వహించి, కల్తీ విత్తనాలు అరికట్టాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు దొరికిన షాపులను సీజ్ చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వారు అన్నారు.ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే నేడు ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పి, నాలుగు సంవత్సరాలు రుణ మాఫీ చేయకపోవడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అర్హులైన నిరుపేదలకుఇండ్ల స్థలాలు,ఇంటి స్థలం ఉన్నవారికిఐదు లక్షల కేటాయించకపోతే,ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఉద్యమాలు తప్పవనిఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోగుదాల వెంకటేశం వెంకటేశం,కొత్తపల్లి నరసింహ,చిట్టి మల్ల లింగయ్య, గౌసియా బేగంతదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయాలి

**గరిడేపల్లి,జూన్27,మనంన్యూస్:** రైతులకు తక్షణమే లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో ఇవ్వాలని, రైతురుణ మాఫీకి వెంటనే నిధులను విడుదల చేయాలని, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ధరణి ఆఫషన్‌లో ఉన్న తప్పులను సరిదిద్దాలని పొడురైతులకు పట్టాలు ఇవ్వాలని, ఖరీఫ్ సిజన్‌లో రైతులకు పంటల సాగుపై అవగాహణ కార్యక్రమాలు చేపట్టి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నకిలి విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏకకాలంలో లక్ష రుణమాపీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గసభ్యులు కడియాల అప్పయ్య, వెంకన్న, రైతు సంఘం మండల నాయకలుఉ అంబటి గోవింద్‌రెడ్డి, నబీసాహెబ్, తిరపయ్య,




ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**వలిగొండ, జూన్ 27 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోనీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో మాల మహానాడు నాయకుడు మామిండ్ల రత్నయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, వర్కింగ్ చైర్మన్ తలమల్ల రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ లో ఐదు ఎకరాల భూమిని కేటాయించి 10 కోట్ల రూపాయలతో మాలల భవనం నిర్మించాలి భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. వృత్తిదారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను మరియు రెండు మెంబర్లను మాలల కేటాయించాలని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు బాకీ పడ్డ రూపాయలను 22.52 కోట్ల 52 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని వారి అకౌంట్లోకి జమ చేయాలనీ అన్నారు. తెలంగాణలోని మాలలు అభివృద్ధి విషయంలో చాలా వెనకబడి ఉన్నారు అందుకోసము 32 రాష్ట్ర మాల మాల అనుబంధ కులాలు మరియు అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి అన్ని మండలాలు తిరుగుతూ మాలలను ఒక తాటిపైకి తెస్తూ హైదరాబాదులో ఒక లక్ష మంది తోటి భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించి మాలల సత్తా ఏంటో చూపిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు



రామచందర్, బారికల వెంకటస్వామి, నాని, మదీప్, దొంత సత్యం, కుశంగుల రాజు కుసంగి రాములు, రాసమల్ల సుదర్శన్ మేడబోయిన శ్రీనివాసులు, జక్క స్వామి, నాగటి జోసెఫ్ కూచుమల్ల చందు, మద్దెల అర్జున్, మారడి శేఖర్, బొజ్జం శ్రీను, కృష్ణస్వామి, కిరణ్ కుమార్, మారయ్య, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు పంపిణీ



**హుజూర్‌నగర్ ,జూన్27,మనంన్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ఎన్ఎస్పీ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రూ. 1లక్ష 20వేల విలువైన నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డా. రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ... మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్త ృత సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఫౌండేషన్ డైరెక్టర్ వేముల నర్సయ్య, పవన్‌కుమార్, భువనగిరి రమణ, పాఠశాల హెచ్‌ఎం. మల్లెల ఉదయశ్రీ, రాదాదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎస్‌సీ హెల్త్‌కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షలు



**హుజూర్‌నగర్,జూన్27,మనంన్యూస్:** మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు లేబర్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి సీఎస్‌సీ హెల్త్‌కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరాన్ని సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు ప్రారంభించి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వైద్యపరీక్షలు చేయించుకొని ఏదైన ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు వాడాలని సూచించి, కార్మికులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రవన్‌కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ నజీర్‌ఖాన్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత బ్యాగుల పంపిణీ



**త్రిపురారం, జూన్ 27 మనం న్యూస్:** త్రిపురారం మండలం ఈరోజు మా ఎంపీయుపీఎస్ కంప సాగర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ వారు ఉచిత బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బుసిరెడ్డి పాండురంగ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అవురేండ్ల మట్టయ్య , పాఠశాల చైర్మన్ అవిరేండ్ల బాబు,శ్రీ భరత్ రెడ్డి ,శ్రీ అనుముల అనంత రెడ్డి ,పాఠశాల హెచ్‌ఎం పద్మ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమం విస్మరించి పార్టీలు మారుతుండ్రు..

.. లీడర్లను ప్రజలు చీ కొదుతుండ్రు.. .. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ జూన్ 27 (మనం న్యూస్) :** పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం లక్ష్యంగా పోరాడాల్సిన పార్టీల లీడర్లు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలను మారుస్తున్న తీరుతో పొలిటికల్ లీడర్లను ప్రజలు చీ కొడుతున్నారని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఈ విధానాలు సరైనవి కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక పార్టీ ఆఫీస్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ అనైతికత నెలకొందన్నారు. చట్ట సభలకు ప్రజల కోసం కొట్లాడే లీడర్లను పంపించాలని కోరారు.వామపక్ష పార్టీలే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాయన్నారు.ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి,పార్టీ జిల్లా లీడర్లు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, భావండ్ల పాండు,గుణగంటి రామచంద్రు పాపిరెడ్డి, కోటిరెడ్డి,రామారావు,బాబు నాయక్ తదితరులున్నారు.

# బక్రీదుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

– మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణ చారి



**నల్గొండ –జూన్ 27( మనం ప్రతినిధి) :** ఈ నెల 29న నిర్వహించే బక్రీద్ పండుగకు తగిన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. మంగళవారం మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ, ఎలాంటి లోటు జరగకుండా కావలసిన త్రాగునీరు, టెంట్లు, మైకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గా వద్దనే కాకుండా నల్గొండ పట్టణంలో ఉన్న ప్రతి మసీదు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పండుగను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బక్రీద్ రోజు వ్యర్థాలను డ్రైనేజీలలో, ఖాళీ స్థలంలో వేయకుండా మున్సిపల్ వాహనాలలోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏసిపి నాగిరెడ్డి, డిఈ నరసింహారెడ్డి, ఏఈ ప్రవీణ్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, మూర్తిజ, హరితహారం, శానిటేషన్, ఎలక్ట్రిషన్ సిబ్బంది, కమిటీ సభ్యులు డాక్టర్ ఏఏ. ఖాన్, గులాం వాహిద్, మహమ్మద్ షరీఫ్, హలీం తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ లేఖ ఆవిష్కరణ



**తిరుమలగిరి జూన్ 27 మనం న్యూస్:** ఈ నెల 29న జరిగే ప్రగతి నివేదిక సభకు విచ్చేయుచున్న ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌కు బాజాపా ఆధ్వర్యంలో బహిరంగా లేక ఇవ్వనున్నట్లు ఆ పార్టీ నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆ పార్టీ ఇంచార్జ్ రామచంద్రయ్య మాట్లాడుతూ..... అవినీతి అక్రమాలు సెగ్మెంట్‌లో విచ్చలవిడిగా జరుగుతున్నాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. బిక్కేరు వాగు నుండి ఇసుక రోజు వందల లారీలలో తరలిపో తున్న ఎందుకు వాటిపై చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. బిజెపి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన బహిరంగాలేఖకు మంత్రికేటిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బాజాపా నాయకులు ఎల్సోజు దీన్‌దయాళ్, యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమయ్య, వెంకట్‌రెడ్డి, ఆశోక్, నరేష్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

# వికలాంగుడు కుటుంబానికి ఆర్థిక సహాయం..



**మాడుగులపల్లి జూన్ 27 ( మనం న్యూస్ ):** మాడుగులపల్లి మండల కేంద్రంలోని నివసిస్తున్న వికలాంగుడు పెరమళ్ళ రవి కుటుంబానికి (ఎం కె వి ఆర్ ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబాలు చాలామంది ఉన్నారు కాబట్టి మీ కుటుంబాలకు ఆపదొస్తే మా ( ఎం కె వి ఆర్ ) ఫౌండేషన్ అండగా నిలబడుతుంది. కావున ఏ ఒక్కరూ అధైర్య పడొద్దు మేమున్నాం మా ఏం కె వి ఆర్ ఫౌండేషన్కు సమాచారం ఇవ్వగలరు . ఎం కె విఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు మీకు అండగా నిలబడుతుంది అని తెలిపారు. అదేవిధంగా ఎం కె వి ఆర్ ఫౌండేషన్ స్థాపకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సతీష్, అనిల్, రాము , గురు స్వామి, రంజిత్ పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుంది



**గుండాల, జూన్ 27(మనం న్యూస్):** అంకితభావం చిత్తశుద్ధితో ఏ ఉద్యోగి అయినా పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి వీపురి శ్రీధర్ అన్నారు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం రోజున జిల్లాస్థాయి బెస్ట్ సిఆర్పి గా దేవన బోయిన లింగయ్యకు అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో లింగయ్యను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు సంఘం అధ్యక్షులు జంపాల రాజు అసోసియేటెడ్ అధ్యక్షులు గిరి వర్ధన్ రాములు దార శ్రీను సుంకర బోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత



**మోత్కూరు, జూన్ 27(మనం న్యూస్) :** డిజిటల్ లావాదేవీలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ బి ఐ మోత్కూర్ బ్రాంచ్ మేనేజర్ జి. సురేందర్ అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో రిజర్వు బ్యాంక్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై క్విజ్ పోటీలు నిర్వహించారు , అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే డిజిటల్ మోసాల బారిన పడకుండా ఉండొచ్చని సూచించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన గ్రావిఖి మోత్కూర్ విద్యార్థులు బి. అర్జున్, వై. ధనుంజయ్, ఛిఙ. తేజశ్రీ, డి. అర్చన లను అభినందించారు.కార్యక్రమం లో ఇఊఔట జిల్లా కో ఆర్డినేటర్ ఏ, సాయి ప్రసాద్, వివిధ పాఠశాలల హెడ్ మాస్టారు లు టి. అంజయ్య,ఎం. అగ్గిరాములు, గిరివర్ధన్, రవి మరియు ఉపాధ్యాయులు రాం ప్రసాద్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకన్న ఛిఙ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రథయాత్రను విజయవంతం చేయాలి



**సూర్యాపేట టౌన్ జూన్ 27 మనం న్యూస్:** గత వారం రోజుల క్రితం ఇస్కాన్ కూకట్ పల్లి, హైదారాబాద్ ఆధ్వర్యంలో ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర ను ప్రారంభించారని, అయితే ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రానికి తొలి ఏకాదశిన జగన్నాథ యాత్ర రానున్నట్లు దేవాలయాలు ధార్మిక సంస్థల ఐక్యవేదిక ప్రతినిధులు మంగళవారం భగవద్గీత మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు మీలా మహదేవ్, సభ్యులు వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, తోట శ్యామ్ ప్రసాద్, శ్రీధర్‌కుమార్, సలిగంటి వీరేంద్ర, దేవిక, వాసవి, సోమయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**హుజూర్‌నగర్,జూన్27,మనంన్యూస్:** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, జీవో నెంబర్ 1,42,92లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలంగాణ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భిక్షంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రరావులు అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... కార్పొరేట్ విద్యాసంస్థలను విద్యశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షరాల లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జీవో నెంబర్ 1,4291లను పాటించాలన్నారు. పీడీఎస్‌యు తెలంగాణ యువజన సమితి తెలంగాణ విద్యార్థి సమితి ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను




విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలను సందర్శించి నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు తెలంగాణ యువజన సమితి, విద్యార్థి సమితి నాయకులు బానోత్ కోటేష్, సామెల్, మురళి, సాయి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్రపరికరాలు

## – పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్

**హుజూర్‌నగర్,జూన్27,మనంన్యూస్:** పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు మంగళవారం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు యరగాని శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సోసైటి ద్వారా రైతులకు అవసరమగు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రపరికరాలు సబ్సిడీపై అందిస్తున్నారని, స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోసైటి పాలకవర్గంలోని డైరెక్టర్ ఇందిరాల పాపయ్య మృతి చెందగా ఆయన స్థానంలో భార్య ఇందిరాల లక్ష్మిని డైరెక్టర్‌గా ఆమోదిస్తూ పాలకవర్గం తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కంచెర్ల మధుసూధన్‌రెడ్డి, దేవరం మల్లిశ్వరి, కందుల పద్మ, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, జక్కుల



నరేందర్, గోసుల శ్రీను, సీఈవో నరేందర్, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీఆర్ఎస్ పార్టీదే

## రోగులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆల్పాహారం అందించడం అభినందనీయం

**సూర్యాపేట, 27(మనం న్యూస్):** పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 351 రోజులుగా రోగులకు , రోగుల బంధువులకు అందిస్తున్న ఆల్పాహార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ హాస్పటల్లో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతున్నందున, రోగుల సంఖ్య పెరిగిందని రోగులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆల్పాహారం పంపిణి చేయడం సరైనదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలపటంతో వారి సూచనల మేరకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆల్పాహారం అందజేస్తున్న తెలిపారు.



ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి పైడిమరి కేశవులు, నామ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై ఎస్‌బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

**జాజిరెడ్డిగూడెం, జూన్27(మనం న్యూస్):** మండల స్థాయి క్విజ్ పోటీలు ఆర్థిక అక్షరాస్యతపై అర్వపల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా అర్వపల్లి, నాగారం మండలాల హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రూ. 5000/- ద్వితీయ బహుమతి కొమ్మాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల రూ. 4000/-, జాజిరెడ్డిగూడెం తృతీయ బహుమతి రూ. 3000/- బహుమతులను జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం జెల్లా ప్రసాద్, గైడ్ టీచర్లు రామచంద్రయ్య, గోపాల్, దుర్గయ్య, లక్ష్మయ్య, ప్రేమయ్య




తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



**హుజూర్‌నగర్,జూన్27,(మనంన్యూస్):** మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రూ. 5లక్షల రూపాయలతో మంజూరైన డ్రైనేజీ, సీసీరోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి కౌన్సిలర్ వెలిదండ సరితవీరారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి ప్రథమస్థానంలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, జక్కుల వీరయ్య, వార్డుప్రజలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు రూ. 10వేలు వెంటనే చెల్లించాలి



**జాజిరెడ్డిగూడెం, జూన్27(మనం న్యూస్):** ఇటీవల కురిసన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి రూ. 10వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో మంగళవారం అర్వపల్లి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆకాల వర్షాలకు పండించిన పంట పూర్తిగా నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కోశాధికారి వేముల సత్తయ్య, బీజేవైఎం నాయకులు చవ్వ సురేష్, జిన్నె ఆశ్విన్ ముదిరాజ్, మంచాల నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల సంఘం ప్రధాన కార్యదర్శి వెన్నెల నాగరాజు నియమకం పట్ల హర్షం

**జాజిరెడ్డిగూడెం, జూన్27(మనం న్యూస్):** హైదరాబాద్ బీసీసీఈ కార్యాలయంలో జరిగినటువంటి సంచార జాతుల సంఘం సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్నెల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా సంచార జాతుల అభ్యున్నతి కోసం నాగరాజు ఎంతో కృషి చేస్తుడాని తెలిపారు.

## క్విజ్ పోటీలో గుండెపురి విద్యార్థులకు ప్రథమ స్థానం

**తిరుమలగిరి, జూన్27(మనం న్యూస్):** తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తుంగతుర్తిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం నిర్వహించిన ఫైనాన్షియల్ లీటరసీ క్విజ్ పోటీలలో తిరుమలగిరి, మండలం గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాలకుర్తి మౌనిక, గుండెబోయిన శివమణి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సోమయ్య, ఉపాధ్యాయ బృందం రామారావు, లక్ష్మణ్, మహేష్, స్వరూప, రవి, ఆనంద బాస్కర్ పాల్గొన్నారు.



# ఆర్టిఐ కార్యకర్త రాపోలు లింగస్వామి కి అరుదైన గౌరవం

...అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో దక్కిన చోటు ...స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రాంతి జ్యోతి ఎక్సలెంట్ అవార్డు

**మునుగోడు జూన్ 27మనం న్యూస్ :** జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన సమాజ సేవకుడు, అవినీతి అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఆర్టిఐ కార్యకర్త మునుగోడు మండల పరిధిలోని కోతులారం గ్రామానికి చెందిన రాపోలు లింగస్వామి కివండర్ బుక్ ఆప్ రికారడ్స్ అంతర్జాతీయ 2023 అవార్డు, క్రాంతి జ్యోతి ఎక్సెలెంట్ అవార్డులు దక్కాయి.సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోవండర్ బుక్ ఆప్ రికారడ్స్ అంతర్జాతీయ 2023 అవార్డు క్రాంతి జ్యోతి ఎక్సెలెంట్ అవార్డు 2023 అవార్డులను సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రజిని రుద్రమ, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా లింగస్వామి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో




ప్రముఖ జానపద గాయకురాలు కనకవ్వ, మాజీ కూడా చైర్మన్ మరి యాదవ రెడ్డి, కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ కురకుల అనిత రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ సాయి రమేష్ గౌడ్, అడ్మిన్ రామానుజ స్వామి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, బలగం సినిమా ప్రముఖ సినీ నటులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య ప్రయత్నం కేసులో ఇద్దరు నేరస్తులను రిమాండ్

**మునుగోడు జూన్ 27 మనం న్యూస్ :** హత్య ప్రయత్నం కేసులో ఇద్దరు నేరస్తులను రిమాండ్ కు ఒక మైనర్ బాలుడిని జోనల్ కోర్టుకు ప్రొడ్యూస్ చేసినట్లుగా మునుగోడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండల పరిధిలోని కల్వలపల్లి గ్రామంలో గత ఆదివారం నాడు జరిగిన హత్య ప్రయత్నం కేసులో హత్య ప్రయత్నం గావించిన బాధితుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామన్నారు. దర్యాప్తు లో ఏ1 ఉప్పరి సాయి, ఏ2 దాసరి శివకుమార్ లు నిర్ధారించమని అలాగే మరొక మైనర్ బాలుడిని గుర్తించి జోనల్ కోర్టులో ప్రొడ్యూస్ చేశామని తెలిపారు.

# ప్రగతినివేధిక సభను విజయవంతం చేయండి

**తిరుమలగిరి జూన్ 27 మనం న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే తుంగతుర్తి నియోజకవర్గం ప్రగతి నివేధిక సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కందుకూరి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలో విలేకరులతో మాట్లాడుతూ...... ఈ సభకు రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హాజరై, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై పిలుపునిచ్చారు.



# ఆర్బీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**పెన్ పహాడ్ జూన్ 27 మనం న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్బీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫైనాన్షియల్ లిట్రసీ అవగాహన కొరకు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, హెచ్ఎం వెంకన్న, ఎల్‌విసీఐ గుడిపల్లి మేనేజర్ సుకుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు.




# నేడు మండల సర్వసభ సమావేశం: ఎంపిపి

**తుంగతుర్తి జూన్ 27 మనం న్యూస్:** నేడు మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గుండగాని కవిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు తగిన సమగ్ర సమాచారంతో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసి, ఎంపిపి హాజరవుతున్నారని ప్రకటనలోతెలిపారు.

# జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు



**జూన్ 27 మనం న్యూస్ :** త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామం లో నిర్వహించిన జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలో గెలిచినా విజేతలకు బహుమతి ప్రదోనత్సవం చేస్తున్న మండల ఎంపీపీ అనుముల పండామ్మా శ్రీనివాసరెడ్డి౽, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముదిమూళ్ళ బుచ్చిరెడ్డి మండల ఓబి సెల్ అధ్యక్షులు మరియు అంజనపల్లి గ్రామ సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య మా ఫ్రెండ్స్ యూత్ క్లబ్ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**త్రిపురారం, జూన్ 27 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రం లో దుబ్బ మీద ప్రభుత్వ పాఠశాలలో సుమారు 60 మంది



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన ఓబిట రాష్ట్ర నాయకుడు, ప్రముఖ వైష్ణవి బిల్డర్, బుసిరెడ్డి పౌండేషన్ పౌండర్ బసిరెడ్డి పాండు రంగా రెడ్డి, త్రిపురారం గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, అనుముల అనంత రెడ్డి, భరత్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కోటిరెడ్డి చిరంజీవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

**భువనగిరి, జూన్ 27 (మనం న్యూస్):** విద్యుత్ షాక్ తో గేదే మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం భువనగిరి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం



భువనగిరి పట్టణానికి చెందిన గుండెబోయిన రాజు యాదవ్ సంబంధించిన గేదె వ్యవసాయ బావి వద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సుమారు 70 వేల రూపాయల విలువ గల గేదె చనిపోవడంతో రైతు ఆర్థికంగా నష్టపోయాడు. కాగా పాలు ఇచ్చే గెదే చనిపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# మాజీ సర్పంచ్ బిక్షం రెడ్డి వర్థంతి



**తుంగతుర్తి :** మండల పరిధిలోని అన్నారం గ్రామం మాజీ సర్పంచ్ పోగుల బిక్షంరెడ్డి 28వ వర్థంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... పేద ప్రజల అభివృద్ధి కొరకు అనునిత్యం పరితపించిన నాయకుడు బిక్షం రెడ్డి అని కొనియాడారు. బిక్షం సేవలు మరువలేనివని, ఆయన ఆశాయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్‌రెడ్డి, మట్టి పెల్లి వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, బిక్షం రెడ్డి, నాగార్జున, షాబోద్దిన్, విజయ్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.